www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## హరీష్ రావు పాపం పండింది.



4

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 193 | గురువారం | 05 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

# ఈ నెల 9 నుంచి సమావేశాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9న మొదలవనున్నాయి. ఈ మేరకు సమావేశాలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జారీ చేశారు. డిసెంబర్ 9న ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత బీఏసీ సమావేశం జరుగుతుంది. అయితే, సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న విషయంలో స్పష్టత లేదు. బీఏసీ సమావేశంలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నది. శాసనసభతో పాటు మండలి సైతం ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు సమావేశం జరుగనున్నది. ప్రభుత్వం పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు సిద్ధమవుతున్నది. మరో వైపు బీఆర్ఎస్ సహా ఇతర ప్రతిపక్షాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన, పథకాల అమలుపై నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి. అసెంబ్లీలో కొత్త

2

# తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే

- అందుకే అక్కడ మ్నెదట ఉద్యమం మ్నెదలైంది'
- పెద్దపల్లి సభలో సీఎం రేవంత్ రెడ్డి
- మీ ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, పెద్దపల్లి ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇస్తామని సోనియా మ్నెదట ఈ గడ్డ పైనుంచే చెప్పారని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆమె ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని, దాని కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మ్నెదట ఉద్యమం మ్నెదలైందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా రాజ్యం.. రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. పెద్దపల్లి జిల్లాలో రూ.వందల కోట్ల పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తమను బెదిరించి పనులు చేయి ంచుకున్నారని సరదాగా వ్యాఖ్యలు చేశా రు.

2

# గూండా యాక్ట్ కఠినంగా ఉంది



తొలిఅడుగు, న్యూఢిల్లీ : గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయా లని కోరుతూ దాఖలైన

2


# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

## -5.3 తీవ్రతతో హైదరాబాద్, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో ఊగిన భూమి

తొలిఅడుగు, హైదరాబాద్ దక్షిణాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల ప్రజలను భూ ప్రకంపనలు నిద్రలేపాయి. రెండు సెకన్లపాటు కంపించిన భూమి అందర్నీ భయాందోళనకు గురి చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో ఈ భూ ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉదయాన్నే తెలంగాణలో చాలా ప్రాంతాల్లో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. ఒక్కసారిగా భవనాలు షేక్ అవ్వడం అందర్నీ భయపెట్టింది. ముఖ్యంగా హైదరాబాద్లోని ఉదయాన్నే ఆఫీస్కు వచ్చిన వాళ్లు ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇలాంటి ప్రకంపనలు హైదరాబాద్, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెంలో కనిపించాయి. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ, గుంటూరు ప్రాంతాల ప్రజలు కూడా ఈ భూ ప్రకంపనల ప్రభావాన్ని చూశారు. ఉదయం 7:27 గంటలకు తెలంగాణలోని ములుగులో రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. దీని కారణంగానే తెలుగు రాష్ట్రాలు షేక్ అయినట్టు పేర్కొంది.

– ఈ ఏడాది మార్చిలో తిరుపతిలో భూకంపం

2




# ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకుసమాధానమిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కోసం సబ్సిడీ పై ప్రతి

2

# ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, (కొండాపూర్) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్

2

# ఏటూరు నాగారంకు ఆర్టీసీ డిపో మంజూరు



తొలిఅడుగు, (ములుగు) ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంకు ఆర్టీసీ డిపో మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రాష్ట్రాల సెంటర్ గా ఉన్న ఏటూరు నాగారంకి ఆర్టీసీ బస్సు డిపో మంజూరు కావటం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేసారు. ఏటూరు నాగారం నగరంలో బస్సు డిపో మంజూరు కావడంతో ఏజెన్సీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

# వుహాన్ ల్యాబ్ నుంచే కరోనా లీక్

అమెరికా హౌస్ సెలక్షన్ కమిటీ

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

మొదటిపేజీ తరువాయి

2024 మార్చి 14న ఆంధ్రప్రదేశ్ లో భూకంపం సంభవించినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారికంగా ప్రకటించింది. తిరుపతిలో 13.84 అక్షాంశం, 79.91 రేఖాంశం వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లుగా పేర్కొంది. ఇది రిక్టర్ స్కేలుపై 3.9 గా నమోదైందని ట్వీట్ చేసింది. భూకంప కేంద్రం ఉపరితలం నుంచి 10 కిలో మీటర్ల లోతులో ఉన్నట్లు వెల్లడించింది.

– అప్పట్లో ఆదిలాబాద్ జిల్లాలో భూకంపం


2022లో అక్టోబరు 12న రాత్రి భూమి కంపించింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్లో భూమి షేక్ అవ్వడంతో ప్రజలంతా బయటకు పరుగులు తీశారు. ఉట్నూర్లోని, వజీర్ పురా, మోమిన్ పురా, ఫకీర్ గుట్ట ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది. రాత్రి 11:12 గంటలకు రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. భూమి కంపించడంతో తమ ఇళ్లలో ఏదో కదిలినట్లుగా అనిపించిందని, వెంటనే అందరం బయటకు పరుగులు తీశామని స్థానికులు వివరించారు.

– 13 జూలై 2022 నెల్లూరు, కడపలో కంపనలు

13 జూలై 2022లో నెల్లూరు, కడప జిల్లాల్లో భూకంపం సంభవించింది. ఉదయం 5.20గంటలకు 3 సెకన్లపాటు భూమి కంపించింది. మర్రిపాడు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, కంద్రిక, పడమట నాయుడుపల్లి, చిలకపాడు, కృష్ణాపురం తదితర గ్రామాల్లో భూకంపం వచ్చింది.

– 2021 అక్టోబర్లో భూ కంపం

2021 అక్టోబర్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి సమీపంలో సాయంత్రం 6:49 గంటలకు 4.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. రామగుండం, జగిత్యాల జిల్లాలలో ప్రకంపనలు వచ్చాయి. లక్షెట్టిపేట, గోదావరి పరివాహక ప్రాంతాల్లో దాదాపు 3 సెకన్ల పాటు భూమి కంపించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలో వస్తువులు కింద పడ్డాయి.




– 26 2021 నాగర్ కర్నూల్లో భూమి కంపించింది.

నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా 26 %జీబత్రీ% 2021లో భూ కంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతో భూకంపం వచ్చిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. ఈ జిల్లాలోని అచ్చంపేట, లింగాల పరిసర గ్రామాలు, అమ్రాబాద్, ఉప్పునూత మండలాల్లో ఉదయం 5 గంటలకు రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. భూ ప్రకంపనలతో భయపడ్డ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తక్కువ తీవ్రతతో భూకంపం రావడం వల్ల ఆస్తి నష్టం కూడా పెద్దగా జరగలేదు.

– 2021 జులైలో కంపించిన చిత్తూరు

2021 జులైలో చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో అర్ధరాత్రి భూకంపనలు భయపెట్టాయి. అర్ధరాత్రి వేళ జనం భయంతో ఇళ్లనుంచి పరుగులు తీశారు. ఈడిగపల్లె, చిలకవారిపల్లి, శికారిపాళ్యం, కోటగడ్డలో 6 సెకన్ల పాటు భూమి కదిలింది. పెద్ద పెద్ద శబ్దాలు రావడం ఏం జరుగుతోందో అర్థంకాక కొద్దిసేపు భయాందోళనకు గురయ్యారు.

హైదరాబాద్, నల్గొండ, కృష్ణా, ఏలూరు, ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, మహబూబాబాద్, కొత్తగూడెం, మణుగురు, హన్మకొండ, విజయవాడలో భూ ప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. కొన్నిచోట్ల 2 సెకండ్లపాటూ ప్రకంపనలు రాగా.. కొన్నిచోట్ల 4 సెకండ్లపాటూ భూమి కంపించినట్లు తెలిసింది. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కూడా భూ–ప్రకంపనలు వచ్చాయి. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు కేంద్రంగా ఈ భూకంపం వచ్చింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. ఉదయం 7.27 గంటలకు ఈ భూకంపం వచ్చింది.

– ములుగులో భూకంప కేంద్రం?

ఒక అంచనా ప్రకారం.. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5గా నమోదైంది. భూకంప కేంద్రం ములుగు జిల్లాలో.. భూమికి 35 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు %జుమీజు% చెబుతోంది. ఈ భూకంపం రాత్రి 1.57కి వచ్చినట్లు చెబుతోంది. ఐతే.. తెలుగు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఉదయం 7 నుంచి 7.30 మధ్యలో భూకంపం వచ్చింది అంటున్నారు.

# తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. జాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఫలితాలను విడుదల చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి ఎన్నిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలి, కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చామని, మీ అందరి అభిమానంతోనే తాను సీఎం అయ్యానని అన్నారు. మీ ఓట్లతోనే మాకు పదవులు వచ్చాయన్నారు. ఉద్యోగాలు, ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నామని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఇచ్చినమాట నిలబెట్టుకోవడంలో సోనియా గుర్తుకు వస్తారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన నడుస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ కోసం సోనియా గాంధీకి మొదటి వినతి పత్రం ఇచ్చింది చెన్నారెడ్డేనని గుర్తు చేశారు. ఖమ్మంలో తెలంగాణ ఉద్యమం లేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. కానీ ఉద్యమం మొదలైందే కొత్తగూడెం నుంచి అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మా ఉద్యోగాలు మాకు కావాలనే నినాదం నుంచి ఉద్యమం పుట్టిందన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకు గిట్టుబాటు ధర రాలేదని.. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులు ఉరేసుకుని ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్‌లో ప్రాజెక్టులను పదేళ్లపాటు పూర్తిచేయలేదని ఇప్పుడు మీ అభిమాన నేతల సహకారంతో ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. శ్రీధర్‌బాబు పట్టుబట్టి మరీ పెద్దపల్లికి నిధులు తీసుకొచ్చారన్నారు.

# ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ, మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను సీఎం పలకరించి కరచాలనం చేశారు. దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి. మధువనం, సౌందర్య వనం, అక్షర వనం, వంటింటి వనం, పచ్చి ఎరువుల వనం, ఆల్పా బీట్ వనం, భోజపత్ర వనం థీమ్ పార్కులు చూడముచ్చటగా ఉన్నాయి. మనం నిత్య జీవితంలో మనం ఉపయోగించేవి కావడం ప్రత్యేకత ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వయంగా వృక్ష పరిచయ క్షేత్రంలో ఎలక్ట్రికల్ వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరగడంతో పాటు వృక్ష పరిచయ క్షేత్రంలో థీమ్ పార్కులు సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

# ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

మొదటిపేజీ తరువాయి



సంవత్సరం 56,993 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని వెల్లడించారు. వృద్ధులు, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన సబ్సిడీని పునరుద్ధరించే అవకాశం గురించి అడిగినప్పుడు వైష్ణవ్ ఈ మేరకు స్పందించారు. ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

– ప్రతి 100 రూపాయలకు

ఈ క్రమంలో ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ప్రణితి షిండే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆటగాళ్ల రైలు ప్రయాణంలో సబ్సిడీపై ఒక ప్రశ్న అడిగారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని ప్రణితి షిండే తన ప్రశ్నలో పేర్కొన్నారు. ప్రణితి షిండ్ అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానమిచ్చారు.

– చిన్న, మధ్య తరహా రైల్వే స్టేషన్ల అభివృద్ధి

ప్రభుత్వం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇచ్చే రైల్వే ప్రయాణీకులలో క్రీడాకారులు కూడా ఉన్నారని వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశం మొత్తం రోడ్ల ద్వారా అనుసంధానించబడినట్లుగా తెలిపారు. దేశంలోని చిన్న, ఎధ్యతరహా రైల్వే స్టేషన్లను కూడా అభివృద్ధి చేశామని అశ్విని వైష్ణవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది తెలిసిన నెటిజన్లు తాము రైళ్లలో ప్రయాణం కోసం చెల్లిస్తున్న మొత్తం సబ్సిడీ ద్వారా వస్తుందా అని పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. మరికొంత మంది మాత్రం ప్రత్యేక తరగతులకు చెందిన వారికి మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని అంటున్నారు.

# గూండా యాక్ట్ కఠినంగా ఉంది

మొదటిపేజీ తరువాయి

పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# ఈ నెల 9 నుంచి సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

ఆర్ఓఆర్ చట్టం, కులగణన సర్వే, బీసీ రిజర్వేషన్, పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లతో పాటు కొత్త చట్టాలపై అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, రైతు భరోసా, పింఛన్ల పెంపు, రుణమాఫీ తదితర అంశాలపై రేవంత్ సర్కారును నిలదీసేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తున్నది.




# వుహాన్ ల్యాబ్ నుంచే కరోనా లీక్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దాదాపుగా ఐదేండ్లు అవుతున్నా ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ ఎక్కడి నుంచి బయటకు వచ్చిందన్నది ఇప్పటికీ మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోయింది. చైనాలోని వుహాన్ ల్యాబ్ నుంచే ఈ వైరస్ లీక్ అయినట్టు అప్పట్లో వార్తలొచ్చినా దీనిని నిరూపించే ఆధారాలు లభించలేదు. తాజాగా, ఈ విషయంలో అమెరికా ఓ నిర్ణయానికి వచ్చింది. కరోనా వైరస్ వుహాన్ ల్యాబ్ నుంచే లీక్ అయి ఉండొచ్చని పేర్కొంది. దాదాపు పది లక్షలమందికిపైగా అమెరికన్లను పొట్టనపెట్టుకున్న కరోనా వైరస్‌పై రెండేళ్లపాటు సుదీర్ఘంగా జరిగిన దర్యాప్తు తర్వాత అమెరికా రిపబ్లికన్ నేతృత్వంలోని హౌస్ సెలక్షన్ కమిటీ ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# కొండగట్టు అంజన్న దర్శనానికి రండి...

- నీలం మధు కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మత్స్యకార నేతల ఆహ్వానం..
- నీలం మధుకు ఆత్మీయ సత్కారం..



తొలిఅడుగు, పటాన్ చెరు: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనం చేసుకోవడానికి రావాలని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు ఆహ్వానించారు.

బుధవారం చిట్కుల్లోని క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మత్స్యకార సంఘం ముఖ్య నేతలు నీలం మధు తో మర్యాదపూర్వకంగా సమావేశం అయి పలు విషయాలపై కులంకుషంగా చర్చించారు.

నీలం మధు ను ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులతో పాటు బీసీ, సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం నీలం మధు చేస్తున్న కృషిని కొనియాడారు. బీసీ కులగణన లో ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా న్యాయం జరిగేలా చూడాలని నీలం మధు ని కోరారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న నీలం మధు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కొండగట్టు అంజన్న దర్శనం చేసుకుంటే ఆ స్వామి ఆశీస్సులతో రాజకీయంగా ఆశించిన ఫలితాలుంటాయని, గతంలో మీరు స్వామి వారిని దర్శనం చేసుకున్న సరే మా కోరిక మేరకు ఒక సారి స్వామి వారిని దర్శనం చేసుకోవాలని కోరారు. తన మీద అభిమానంతో తనను దేవాలయ దర్శనానికి ఆహ్వానించడం సంతోషంగా ఉందని ఆ దేవున్ని దర్శించుకునే భాగ్యం మీ ద్వారా మరోసారి కలుగుతుందని అతిత్వరలో కొండగట్టు అంజన్న దైవదర్శనానికి వస్తానన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ గుర్రాల మల్లేష్ గారు, రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవెని తిరుపతి గారు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘంల మాజీ చైర్మన్ పొలు లక్ష్మణ్ గారు, కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోలకాలి నరసయ్య గారు, కరీంనగర్ మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ బసవిని శ్రీను, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు సురేష్ గారు, రమేష్ గారు, కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పండుగ నాగరాజు, కరీంనగర్ జిల్లా అధ్యయనం వేదిక చైర్మన్ బండారి భూమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దలు, సిరిసిల్ల జిల్లా యువత అధ్యక్షులు ప్రశాంత్, రాజు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# బిర్యానీలో బొద్దింక..

ఆర్కేపురం, తొలిఅడుగు :: ఎల్బీనగర్ కొత్తపేట్‌లోని 'కృతుంగ' రెస్టారెంట్‌లో బుధవారం వనస్థలిపురానికి చెందిన సందీప్ అతడి స్నేహితులతో కలిసి బిర్యానీ తినేందుకు వచ్చారు. అయితే వారు తినేందుకు చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయగా.. అందులో బొద్దింకలు ప్రత్యక్షమయ్యాయి. బాధితుడు సందీప్ రెస్టారెంట్ మేనేజర్ జానకిరామ్‌ని ఇది ఏమిటని ప్రశ్నించగా.. ఆయన నిర్లక్ష్యంగా, దురుసుగా సమాధానం ఇచ్చారు. దీంతో సందీప్ జీహెచ్ఎంసీ ఫుడ్ స్టేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారి 20 నిమిషాల్లో వస్తానని చెప్పి ఎంతకీ రాకపోవడంతో తిరిగి కస్టమర్ మళ్లీ అతడికి ఫోన్ చేశాడు. సదరు అధికారి ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో కస్టమర్ చేసేదిలేక ఆందోళన చేపట్టాడు. అనునిత్యం ఏదో ఒక హోటల్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం ఉండటంలేదని, తుతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.



# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత

- మహిళా సంఘాల ద్వారా ఆర్థిక పురోగతి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




తొలిఅడుగు బొల్లారం: మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాలలో భాగంగా.. బుధవారం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నాలుగు మహిళా స్వయం సహాక సంఘాలకు మంజూరైన 50 లక్షల రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి అందిస్తున్నారు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగ తాయారు, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, తొలిఅడుగు : హెచ్ఎండబ్ల్యూ, ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ కార్మికులు అనేక ఏండ్లుగా తక్కువ వేతనాలతో తీవ్ర అర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రూ.13,500 మాత్రమే వేతనం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తమ కోరిక మేరకు జీవో 60/2021 సాధించుకున్నామని, తద్వారా కొంత మేరకు వేతనాలు పెరిగాయన్నారు. అధికారుల తప్పిదం వల్ల అమలు ప్రక్రియ కేటగిరి-2లో చేర్చాల్సిన కార్మికులను, కేటాగిరి-1లో చేర్చారన్నారు. ఇందువల్ల కార్మికులకు ప్రతినెల దాదాపు రూ.4వేలు తక్కువ వేతనం వస్తుందని వివరించారు. కార్మికులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్సీని కోరారు. బీఆర్‌టీయూ నాయకుడు రూప్‌సింగ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కుమార్, జగన్, రమేశ్, వీరాస్వామి, సురేశ్, రాములు పాల్గొన్నారు.



# ఓఆర్ఆర్ పై నుంచి పడిన టిప్పర్

మేడ్చల్,తొలిఅడుగు : చెత్త లోడుతో బాహ్య వలయ రహదారి మీదుగా వెళ్తున్న టిప్పర్ ప్రమాదవశాత్తు కిందపడి మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాచలం జిల్లా ఇల్లెందుకు చెందిన పినబోయిన సందీప్(25) కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపల్లిలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత అతడు మియాపూర్ నుంచి చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించేందుకు చెత్తను లోడ్ చేసిన టిప్పర్‌ను బాహ్య వలయ రహదారి మీదుగా తీసుకు వస్తున్నాడు. మార్గమధ్యలో మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పరిధిలోకి రాగానే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ బాహ్య వలయ రహదారి పైనుంచి కింద పడింది. ఆ వెంటనే టిప్పర్ వాహనానికి మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. 100 వాహనానికి సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అగ్ని మాపక యంత్రం సాయంతో టిప్పర్‌కు అంటుకున్న మంటలను ఆర్పివేశారు. ఈ మంటల్లో డ్రైవర్ సందీప్ సజీవ దహనం అయ్యాడు. డ్రైవర్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నిరాధారాలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి

**తప్పుడు ఆరోపణలు మానుకోకుంటే చక్రందర్ గౌడ్ కు తగిన శాస్త్రి తప్పదు : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్**

తొలి అడుగు, చిన్నకోడూర్, డిసెంబర్ 04 : తప్పుడు ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టి మాజీ మంత్రి హరీష్ రావు ని జైల్లో పెట్టాలని చూస్తే సీఎం రేవంత్ రెడ్డికి, చక్రధర్ గౌడ్ కు తగిన శాస్త్రి జరగక తప్పదని చిన్నకోడూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూటకో పార్టీ మారుతూ పేటకో వేషాలు వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమీ కానీ చక్రధర్ గౌడ్ లు నికార్సైన ప్రజల మనసు చూరగొన్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై కావాలని నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. హరీష్ రావును ప్రజల్లో చులకన చేయాలని చూడడం ఆకాశం పైన ఉమ్మి వేయడమే అని వారు అన్నారు.

ప్రజా పాలన చేతకాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రిని ఎప్పటికప్పుడు అటు ప్రజల పక్షాన ఇటు రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హరీష్ రావును తట్టుకోలేకపోతున్నారన్నారు. అనవసర ఆరోపణలు చేసి నోరు మూయాలని చూస్తే బంతిని నేలకేసి కొట్టినట్లేనని వారు అన్నారు. చక్రధర్ గౌడ్ వికలి చేష్టలు మానుకోకుంటే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి విమర్శలు మానుకొని ఇచ్చిన హామీలను నెరవేరిస్తే బాగుంటుందని అదేవిధంగా రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిఎసిఎస్ చేర్మెన్ ములకల కనకరాజు, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టమేన శ్రీనివాస్, యువ నాయకులు గుజ్జ రాజు లు ఉన్నారు.



## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మగ్దుంపూర్ బాలిక



సిద్దిపేట జిల్లా తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 04 : నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి మయోజు రోషిణి కబడ్డీ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. చింతమడక గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. రోషిణి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకుంది. ముఖ్యంగా కబడ్డీలో పట్టు సాధించింది. కబడ్డీ క్రీడలో ప్రతిభ చూపడంతో గురుకుల కళాశాల అధ్యాపకులు ప్రోత్సహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రోషిణీకి కబడ్డీలో మెళుకువలు నేర్పించారు. దీంతో కళాశాల, మండల, జిల్లాస్థాయి పోటీలలో చక్కని ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. హర్యానాలో ఈ నెల 6వ తేదీ నుంచి జరుగనున్న జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైంది. దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల జట్లు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొంటాయి. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 12 మంది ఎంపిక కాగా గురుకులాల నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ ఇద్దరిలో రోషిణి ఒకరు కావడం విశేషం. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రోషిణీకి కళాశాల సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## హరీష్ రావుపై తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు




తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 04 : మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ వార్డోలు వేణు చక్రవర్తి, మాజీ ఉపసర్పంచ్ ఓజాల్, మాజీ వార్డు సభ్యులు రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు శామంతుల సాయిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాలమాకులలో విలేకరులతో మాట్లాడుతూ.. పూటకో పార్టీ మార్చే వ్యక్తి చక్రధర్ గౌడ్ అని విమర్శించారు. నిరుద్యోగులను మోసం చేసి డబ్బులు తన్నుకొని ప్రజలను మోసాలు చేస్తున్న చక్రధర్ గౌడ్ నిరాధారమైన ఆధారాలతో మాజీ మంత్రి హరీష్ రావు పై కేసులు పెడితే భయపడేది లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆగ్రహానికి చక్రధర్ గౌడ్ గురికాక తప్పదని హెచ్చరించారు.

## హరీష్ రావు పాపం పండింది.

తొలి అడుగు, చిన్నకోడూర్, డిసెంబర్ 04 : హరీష్ రావు పాపం పండింది అని కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అంకర్ మధు అన్నారు. చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మాజీ మంత్రి సిద్దిపేట స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాపం పండింది అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులను చిత్రహింసలకు గురి చేసిన హరీష్ రావు ఫోన్ టాపింగ్ కేసులో జైలుకు వెళ్లడం ఖాయమని అని అన్నారు. ప్రశ్నించిన వ్యక్తుల ఫోన్లు ట్యాపింగ్ చేసుకుంటూ వారిని ఇబ్బందికి గురి చేసిన హరీష్ రావు పై పోలీస్ కేసు నమోదు కావడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ కేసులో హరీష్ రావు ఊసలు లెక్కపెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, మండల నాయకులు మిట్టపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు పై అక్రమ కేసు



తొలి అడుగు, హత్నూర, డిసెంబర్ 04 : ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వల్లనే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపుతో అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పత్రికా సమావేశంలో తెలియజేశారు. బుధవారం హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన భయపడకుండా తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు హరీష్ రావు అని అలాంటి నాయకుడు రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడరన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా, మీ ఎగవేతలను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో లాఠీలకు, తూటలకు ఎదురొడ్డి నిలిచిన పోరాట సింహం హరిష్ రావు అని అలాంటి నాయకుని జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాకు ఉద్యమాలు కొత్తకాదు అరెస్టులు కొత్తకాదు, జైళ్లు కొత్తకాదు ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి హరీష్ రావును టార్గెట్ గా అక్రమ కేసులు నమోదును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల నగేష్, మన్నె దశరథ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించాలి

**– రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 04 : సిద్దిపేట జిల్లా రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు లేఖ రాసారు. ఈ సందర్బంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి జిల్లాలో సాగు, త్రాగు నీటి కి నోచుకోలేదని. తెలంగాణ వచ్చాక కేసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా ఉమ్మడి జిల్లాలో అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ల నిర్మాణాలను చేపట్టారని పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ ల ద్వారా వరుసగా గత మూడు సంవత్సరాలు జిల్లాలోని రైతుంగానికి గోదావరి జలాలు అందించామని చెప్పారు . కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన నాలుగు ప్రాజెక్టు ల ద్వారా నాలుగు జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి, జనగామ లకు సాగు, తాగు నీరు అందించామని లేఖ లో పేర్కొన్నారు. గత సంవత్సరం యాసంగి పంటకు కాళేశ్వరం జలాలతో నాలుగు ప్రాజెక్టు ల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగ కలిపి 3 లక్షల ఎకరాల పంట పండిందని గుర్తు చేస్తున్నానని జిల్లాలోని ప్రాజెక్టు లు మల్లన్న సాగర్ లో ప్రస్తుతం 19.03 టి ఎం సి లు కొండ పోచమ్మ సాగర్ లో 9.5 టి ఎం సి లు, రంగనాయక సాగర్ లో 2.57 టి ఎం సీలు, అన్నపూర్ణ 3.21లు నీళ్లు అందుబాటులో ఉన్నాయని . ఈ సంవత్సరం కూడ యధావిధిగా సాగు నీరు అందించడానికి నీటి ప్రణాళిక కమిటీ ని ఆదేశించగలరని మంత్రి ని కోరారు. ప్రస్తుతం మిడ్ మానేరు లో 27 టి ఎం సీలు నీళ్లు అందుబాటులో ఉన్నాయని మిడ్ మానేరు నుండి మరిన్ని అవసరమైన నీటిని ఈ రిజర్వాయర్ లకు లిఫ్ట్ చేసి పూర్తి స్థాయి లో సాగు నీరు ను అందించాలని కోరుతున్నాను. ఇప్పటికే యాసంగికి రైతులు సమయత్తం అయిన నేపథ్యం లో ప్రభుత్వం తరుపున నీటి విడుదల కై భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా గతం లో మాదిరిగా ఈ ప్రాజెక్టు ల ద్వారా చెరువు లు, కుంటలు చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగాయి. ఈ సంవత్సరం కూడా చెరువు లకు, కుంటలకు,చెక్ డ్యామ్ లకు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు నీరు అందించి రైతులకు మేలు చేకూర్చాలని కొరారు.ఈ సందర్బంగా నీటి విడుదల పై ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వం తరుపున ఉమ్మడి జిల్లా రైతాంగానికి భరోసానివ్వాలని జిల్లా రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.

## అంజనాద్రి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన దశరథ్ నాయక్



తొలిఅడుగు, డిసెంబర్ 4 కల్వకుర్తి : జేడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంబాలపల్లి రమేష్ నూతనంగా ప్రారంభించిన అంజనాద్రి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముచ్చర్ల గేట్ సమీపంలో అంజనాద్రి పేరుతో ప్రారంభించిన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి రెబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు కంబాలపల్లి జగన్ జగన్ శ్రీను పాండు ప్రేమ్ నరసింహ జంగయ్య అంజి మాధవి శ్రీకాంత్ రాజు గౌడ్ శ్రీను సురేష్ ప్రశాంత్ యాదయ్య మల్లయ్య రాజు భరత్ వెంకటేష్ కృష్ణ రామకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రుపీ పతనం




ముంబై, తొలి అడుగు, : దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుఫీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది.

## చిల్లరగానీతో కేసులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి

- **సిద్దిపేట లో చిల్లర గాడు చక్రధర్ గౌడ్**
- **ప్రజల కోసం ప్రశ్నించే గొంతుక హరీష్ రావు**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 04 : పలు దొంగతనం కేసులో నిందితుడు ,దొంగనోట్ల వ్యాపారి ,ఓ రేపిస్టు ,యువతకు ఉద్యోగాల పేరుతో కోట్లరూపాయలను వసూలుచేస్తున్న ఓ దురుమార్గుడు అయినా చెక్రదర్ గౌడ్ మా నాయకుడు హరీష్ రావు పై విమర్శలు చేయటాన్ని తీవ్రంగా కండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మండిపడ్డారు.బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం ప్రజా సమస్యల పట్ల నిరంతరం పనిచేస్తున్న ప్రజా గొంతుక హరీష్ రావు పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాకు తగ్గట్టు ప్రవర్తించాలని కానీ సిద్దిపేటలో ఏకైక చిల్లర గాడు చక్రధర్ గౌడ్ తో కేసులు పెట్టించడం చూస్తుంటే తెలంగాణ ప్రజల దృష్టిలో రేవంత్ రెడ్డి అవహేళనకు గురయ్యాడని అన్నారు. చక్రధర్ గౌడ్ చరిత్ర సిద్దిపేట ప్రజలకు తెలుసని ఎంత మందిని మోసం చేశాడో వారంతా ప్రజలకు మీడియాముఖంగాతెలియజేపడానికి రెడీగా ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డొంక తిరుగుడు పనులు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తున్నారని కానీ తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని రేవంత్ రెడ్డి చేస్తున్న చిల్లర పనులు చిల్లర చేష్టలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రానికి గురికాక తప్పదని అన్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఒక పెద్ద పచ్చి మోసగారి దొంగ అయినా చక్రధర్ గౌడ్ హరీష్ అన్న పై కేసు పెడితే ప్రజా సమస్యల పట్ల మాట్లాడడం బంద్ చేసి రేవంత్ రెడ్డిని విమర్శించడం మానుకుంటారని పగటి కలలు కంటున్నారని అన్నారు. హరీష్ రావు కి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు, జైల్లు కొత్త కాదని ప్రజల కోసం ఎన్ని పోరాటాలకైనా ఎన్ని త్యాగాలకైనా వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసా యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు బాను ముదిరాజ్, %ంఎ% సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యాం కుమార్, మైనార్టీ నాయకులు ఎం డి.ముగ్దుమ్, విద్యార్ధి నాయకులు గాదగొని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ తాజా మాజీ సర్పంచి ఎడబోయిన సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 04 : కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఏడబోయిన సత్తయ్య గారి తల్లి వీరవ్వ గత నాలుగు రోజుల క్రితం మరణించగా ఈరోజు బస్వాపూర్ లోని వారి నివాసంలో మృతురాలు కుటుంబ సభ్యులందరి నీ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వీరవ్వ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ నాయకులు గంప చిన్న ఐలయ్య, జ్యోతి, ఆంజనేయులు, మాంకాల రమేష్ ,నాగ సముద్రాల మత్స సహకార సంఘం అధ్యక్షులు అప్పిసా చిరంజీవి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది

- కాంగ్రెస్ సర్కారుతో తిరిగి పురోభివృద్ధి దిశగా వెళ్తుంది మంత్రి జూపల్లి
- అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం





తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 4: రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లో అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గా గూడూరు భాస్కర్ రెడ్డి, కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ గవర్నమెంట్ ఎన్నో అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతిలో పడేసిందన్నారు. రాష్ట్ర పురోగతిని సర్వనాశనం చేశారని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో పురోగతి చెందుతుందని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేకమైన అభిమాన ఉంది కావున నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మనకు మన కల్వకుర్తి అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో సహకరిస్తున్నారని కావున మనమందరము ప్రజాపాలనను దీవించాలని కోరారు వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై ఇందిరమ్మ పాలనపై ఎవరు ఎన్ని విమర్శలు చేసినా అది చెల్లదు అని కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాలు ఎంతగానో వృద్ధి చెందారని చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ వీరాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దశరథ్ నాయక్ ఎంపిక



తొలిఅడుగు, డిసెంబర్ 4 కల్వకుర్తి : కడ్తాల్ గిరిజన జాతి కోసం అహర్నిశలు పోరాడుతున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. షాద్ నగర్ లోని కేకే కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి లంబాడి హక్కుల పోరాట సమితి సమావేశంలో రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంపాల్ నాయక్ చేతుల మీదుగా ఈ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రాంపాల్ నాయక్ మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం శ్రమిస్తున్న దశరథ్ నాయక్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. లగచర్లలో గిరిజనులకు అండగా ఉండి పోరాడిన దశరథ్ నాయక్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. దశరథ్ నాయక్ లాంటి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సంఘంలో పనిచేస్తే రానున్న రోజుల్లో గిరిజన జాతికి చాలా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమకు రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ఎల్ హెచ్ పి ఎస్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తప్పకుండా జాతి మేలుకోరి జాతి ప్రయోజనాలు కాపాడడం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సేవా సంఘం నాయకులు డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు శ్రీను జగన్ శ్రీకాంత్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం క్షేత్ర స్థాయిలో పరిశీలన





తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 4 : మండలం నర్మెట్ట గ్రామ పరిధిలోగల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తో కలిసి రాష్ట్ర ఉద్యాన మరియు పట్టుపరిశ్రమల శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాష (ఐఏఎస్) క్షేత్రస్థాయిలో పరిశిలింఛారు. ముందుగా జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలుకుతు మొక్కను అందజేశారు. 62 ఎకరాల విస్తీర్ణం లొ సుమారు 300 కోట్ల నిర్మాణ వ్యయంతో ఆయుల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నట్టు, ప్రాంగణం నుండి నిర్మాణ దశలు, డిజైన్ ల గురించి మరియు ఆయిల్ తయారయ్యే విధానం, ఎక్కడెక్కడ ఏఏ నిర్మాణాలు జరుగుతున్నాయనే పూర్తి సమాచారాన్ని మ్యాప్ ను మరియు నిర్మాణాల ఏర్పాటు ప్రదేశాలను చుపిస్తు క్షేత్ర స్థాయిలో ఆయిల్ ఫ్రెడ్ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. అలాగే ఇప్పటి వరకు 40%పనులు సైతం పూర్తైనట్లు తెలిపారు. మిషనరి సామాగ్రి మొత్తం తీసుకువచ్చినట్లు మీషనరి ఫిట్టింగ్ పూర్తి అవుతే దాదాపు ప్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని ఇప్పటివరకు ఓవర్ హెడ్ ట్యాంక్, ల్యాబ్ స్టోరేజ్ బిల్లింగ్, ఫాం పాడ్ నిర్మాణాలు పుర్తైయ్యాయు. ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఫ్యాక్టరీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు తమ కేటాయించిన పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలవుతున్న క్రమంలో ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేస్తే రైతులకు లాభం చేకూర్చేలా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయుల్ పాం రైతుల వ్యవసాయ క్షేత్రాలను తరచూ సందర్శించి మంచి పంట వచ్చే విధంగా రైతులను మోటివేట్ చేయాలని అధికారులకు సూచించారు. కొత్త రైతులను వెతకడమే కాకుండా ఇదివరకు ఆయిల్ పాం రైతులను ఆయా సంవత్సరాల వారిగా పంట వచ్చే రకాన్ని మరియు ఆయిల్ ఫామ్ పంట కోత చీడ పీడ నుండి నివారణ చర్యల గూర్చి తెలిపేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు తెలుపాలని సూచించారు. అనంతరం ఆయిల్ ఫ్రెడ్ కర్మాగార ఆవరణలో మామిడి మొక్కను నాటారు. కొండపాక మండలం బందారం గ్రామంలోని రైతు అమ్మన రాజిరెడ్డి 40 ఎకరాల భూ విస్తీరంలో బీర మరియు కాకరకాయ పంట సాగును క్షేత్రస్థాయిలో సందర్శించారు. బీర కాకరకాయలను చూస్తు మైమరిచిపోయారు. రైతు అత్యంత ఆదర్శప్రాయంగా ఉద్యానవన శాఖ వారి సూచనల ప్రాయంగా పంటను అత్యంత లాభదాయకంగా ఆర్గానిక్ పద్ధతిలో ఈ పంట సాగు చేస్తున్నట్టు అధికారులకు తెలిపారు. బీర మరియు కాకరకాయ పంటలను మేలిరైకమైన ఎరువుతో దాదాపు రోజు ఒక 6టన్నుల దిగుమతితో లాభం ఆర్జిస్తున్నానని రోజు 30మందీ లెబర్ తో పనిచేస్తున్నారనీ తెలిపారు. ఇంత అద్భుతంగా పంటను పండిస్తున్నటువంటి రైతును అభినందించారు. వీరి వెంట హార్టికల్చర్ జాయింట్ డెరైక్టర్ రామలక్ష్మి, , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, టిజి ఆయుల్ ఫ్రెడ్ జనరల్ మెనెజర్ సుధాకర్ రెడ్డి, ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి అధికారులు తదితరులు ఉన్నారు.


## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం పంపిన కొలుముల దామోదర్ యాదవ్



తొలిఅడుగు, పెద్దపల్లి, డిసెంబర్ 04 : పెద్దపల్లి జిల్లా,జులపల్లి మండల అబ్బపురం గ్రామనికి చెందిన కొల్లూరి భూమాక్క కనకయ్య దంపతుల కూతురు రమ్య వివాహానికి ఆర్థిక సహాయం కావాలని అబ్బపూర్ గ్రామ దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యుడు కొమ్మ రాజేష్ ఫోన్ ద్వారా చరవాణి ద్వారా కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా గారికి విషయం వివరించగా వెంటనే స్పందించి నేటి రోజున 5000, ఐదు వేల రూపాయలు పంపించగా అట్టి రూపాయలను కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యుడు కొమ్మ రాజేశం వధువు తండ్రి కనుకయ్య కు అట్టి రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దిరెడ్డి క్రిష్ణరెడ్డి గారు జక్కనీ మల్లేశం,బొంగని తిరుపతి,కత్తెర్ల కొమురయ్య,సిపెల్లి ధర్మయ్య,చిప్ప అరుణ్,పొన్నం సంతోష్ కుమార్, అరుకోల్ల సంపత్,అమురాజి సంపత్,తదితరులు పాల్గొన్నారు,

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# జహీరాబాద్ నిమ్జ్‌లో ప్యూర్ ఈవీ ప్లాంట్




హైదరాబాద్,తొలి అడుగు, : రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్‌లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రి తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్‌తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్‌సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# అమనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా వసుప్వల శ్రీకాంత్ నియామకం

తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 4: రంగారెడ్డి జిల్లా అమంగల్ పట్టణానికి చెందిన యువజన నాయకుడు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో ఓటింగ్ ద్వారా ఆమనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వస్పూల శ్రీకాంత్ గెలుపొందిన సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచి శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాండ్లి రాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పూల శ్రీశైలం, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎంగలి ప్రసాద్



ఎగిరిశెట్టి సత్యం, అబ్దుల్ ఖాదర్, బాబా, దశరథం, ఖాదర్ ఖాద్రి, కరీం, ప్రసాద్, అంజత్, అశోక్, రాజ్ కుమార్, శివ, కుమార్ గౌడ్, శ్రీను, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రధానమంత్రి సురక్ష బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఏపీజీవీబీ మేనేజర్ తిరుపతి

తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 4 : సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ తిరుపతి అన్నారు. భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదే శాల మేరకు బుధవారం మండలంలోని మంగళపల్లి, గౌరీపల్లి గ్రామంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం భాగంగా ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ సెక్యూ రిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సంవ త్సరానికి రూ. 20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా పొందడానికి అవకాశం వుందన్నా రు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 436 సంవత్సరానికి రూ. 436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులు ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్స్ పై అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి ఎలాంటి ఓటీపీలు సివివి నెంబర్లు అడిగే అవకాశం ఉండదని సూచించారు. ఎలాంటి ఫోన్ కాల్స్



వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అమెరికా-చైనా టెక్ వార్



వాషింగ్టన్/బీజింగ్,తొలి అడుగు,: అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్‌ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్‌పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్‌లున్నాయి. కాగా, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్‌మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**చైనా ప్రతీకార చర్యలు**

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమొని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్‌ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడినైట్టెంది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్‌ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్‌లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి.


**ట్రంప్ రాకముందే..**

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

**భారత్‌కు లాభమేనా?**

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్‌కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్‌సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్‌పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్‌కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్‌ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్‌లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది.

# కల్యాణ శోభితం



తొలిఅడుగు, సినిమా :అక్కినేని వారి ఇల్లు కల్యాణకాంతులతో వెలుగులీనింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహబంధంలోకి అడుగుపెట్టారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో వీరిద్దరి పెళ్లి వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు చిరంజీవి, సుబ్బిరామిరెడ్డి, హీరో కార్తి, రామ్‌చరణ్, రానా, నాని, కీరవాణితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. 'చైతన్య, శోభిత తమ జీవితంలో అందమైన అధ్యాయాన్ని మొదలుపెట్టారు. నాకిది భావోద్వేగభరితమైన క్షణం. శోభితను మా అక్కినేని కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం. నాన్న ఏఎన్నార్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం ముందు ఈ పెళ్లి వేడుక జరగడం గొప్ప సంతోషాన్నిస్తోంది' అని నాగార్జున తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# యూరోపియన్ ఫిల్మ్ ఫెస్టివల్

తొలిఅడుగు, సినిమా : 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఈ నెల 6 నుంచి 15 వరకు హైదరాబాద్‌లో నిర్వహించబోతున్నారు. హైదరాబాద్ ఫిలిం క్లబ్ ఈ ఫెస్టివల్‌ను నిర్వహించనుంది. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ ఫిలిం క్లబ్ అధ్యక్షుడు కేవీ రావు మాట్లాడుతూ 'మా క్లబ్ 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. మేము నిర్వహిస్తున్న ఏడవ యూరోపియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇది. ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో 24 చిత్రాలను ప్రదర్శించబోతున్నాం. అన్ని సినిమాలను ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రదర్శిస్తాం. ఎలాంటి పాస్‌లు లేకుండా అందరిని ఆహ్వానిస్తున్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.




# అభిమానులతో కలిసి 'పుష్ప 2' సినిమా చూడనున్న అల్లు అర్జున్.. ఎక్కడంటే.?

తొలిఅడుగు, సినిమా : మరికొన్ని గంటల్లో వరల్డ్ వైడ్‌గా 'పుష్ప 2 ది రూల్' సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రీమియర్స్‌తో పాటు విడుదల రోజుకి సంబంధించి థియేటర్ల అన్ని హౌజ్ ఫుల్ బోర్డ్‌లు పెట్టేశాయి. ఈరోజు రాత్రి 9.30 తర్వాత పుష్ప 2 ప్రీమియర్స్ మొదలుకానున్నాయి. దీంతో ఇప్పటినుంచే అల్లు అర్జున్ అభిమానులు థియేటర్ల ముందు సంబరాలు మొదలు పెట్టారు. దాదాపు 3 ఏండ్ల తర్వాత అల్లు అర్జున్ సినిమా థియేటర్లో విడుదల కానుడటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ఇదిలావుంటే నేడు అభిమానులతో కలిసి అల్లు అర్జున్ సినిమా చూడబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఉన్న సంధ్య థియేటర్లో ఈరోజు రాత్రి 9.30 గంటల షోకు అల్లు అర్జున్ తన ఫ్యాన్స్‌తో కలిసి సినిమా చూడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వస్తున్నాడు అని తెలుసుకున్న బన్నీ ఫ్యాన్స్ సంధ్య థియేటర్ వద్దకు భారీగా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సంధ్య వద్ద పండుగ వాతవరణం నెలకొనగా.. అల్లు అర్జున్ వస్తే.. ఇంకా ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పలేం.



# 'యుఫోరియా'లో భూమిక



తొలిఅడుగు, సినిమా : నూతన తారాగణంతో దర్శకుడు రూపొందిస్తున్న యూత్‌ఫుల్ సోషల్‌డ్రామా 'యుఫోరియా'. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న బర్నింగ్ ఇష్యూస్‌ను దర్శకుడు గుణశేఖర్ ఈ సినిమాలో చర్చిస్తున్నారు. ఇటీవలే సెకండ్ షెడ్యూల్‌ను మొదలుపెట్టారు. ఈ సినిమాలో సీనియర్ కథానాయిక భూమిక కీలక పాత్రను పోషిస్తున్నది. 20 ఏండ్ల క్రితం మహేష్‌బాబు హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'ఒక్కడు' చిత్రంలో భూమిక నాయికగా నటించిన విషయం తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటం విశేషం. ఈ సందర్భంగా బుధవారం వీడియో గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో భూమిక శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుందని, ఆమె పాత్ర విషయంలో దర్శకుడు గుణశేఖర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చిత్ర బృందం పేర్కొంది. సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లికితా యలమంచిలి తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతాన్నందిస్తున్నారు.

# ఐదేళ్ల తర్వాత బాలీవుడ్‌లోకి..



తొలిఅడుగు, సినిమా :గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంది. 'ది స్కై ఈజ్ పింక్' (2019) తర్వాత ఆమె మరే హిందీ సినిమాలో నటించలేదు. ప్రియాంకచోప్రా ఇక పూర్తిగా బాలీవుడ్‌కు దూరం కానుందనే వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో హిందీ చిత్రసీమలోకి పునరాగమనంపై ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'వచ్చే ఏడాది తప్పకుండా బాలీవుడ్ సినిమా చేయబోతున్నా. ఖాళీ సమయాల్లో ముంబయికి వచ్చేసి ఇక్కడి దర్శకుల స్క్రిప్ట్స్ వింటున్నా. మంచి కథతో హిందీ ప్రేక్షకుల్ని పలకరిస్తా' అని ప్రియాంకచోప్రా పేర్కొంది. ఇదిలా వుండగా ప్రియాంకచోప్రా, అలియాభట్, కత్రినాకైఫ్ ప్రధాన పాత్రల్లో ఫరాన్‌అక్తర్ దర్శకత్వంలో 'జీలే జరా..' చిత్రం మూడేళ్ల క్రితం మొదలై మధ్యలో ఆగిపోయింది. ప్రియాంక చోప్రా హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల డేట్స్ ఇష్యూస్‌తో ఆ సినిమా ఆగిపోయిందని బాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. ఈ వార్తలపై ప్రియాంకచోప్రా స్పందిస్తూ 'వాటిలో ఏమాత్రం నిజం లేదు. ఆ సినిమా ఎందుకు ఆగిపోయిందో మీరు నిర్మాణ సంస్థను అడిగితే బాగుంటుంది' అని సమాధానమిచ్చింది. దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రియాంకచోప్రా బాలీవుడ్ సినిమా సన్నాహాల్లో ఉండటం ఆసక్తికరంగా మారింది.

# విజయ్ దేవరకొండ 'జటాయు'?

తొలిఅడుగు, సినిమా :తెలుగు ఇండస్ట్రీలో విజయ్ దేవరకొండకు ఉన్న క్రేజే వేరు. జయాపజయాలతో సంబంధం లేకుండా యువతలో తిరుగులేని ఫాలోయింగ్ ఆయన సొంతం. ప్రస్తుతం రెండు భారీ సినిమాలతో బిజీగా ఉన్నారు విజయ్ దేవరకొండ. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఇక రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా పీరియాడిక్ కథతో రూపొందుతోంది. ఇదిలావుండగా విజయ్ దేవరకొండ తదుపరి సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తున్నది. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో ఆయన ఓ సినిమాలో నటించనున్నారని సమాచారం. గతంలో మోహనకృష్ణ ఇంద్రగంటి 'జటాయు' పేరుతో ఓ వైవిధ్యమైన కథను విజయ్ దేవరకొండకు వినిపించారని, ఇప్పుడు ఆ కథకు ఆయన ఓకే చెప్పారని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర విస్తృత్రీతిలో ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

